369) శ్రీ

**********************************************************************************************************



**********************************************************************************************************

ప॥ చెపితే బాసునందురు చేసినదోసములెల్లా । వొప్పుగొని మన్నించ నుచితమౌ నీకు ॥

చ॥ క్షమియించుకొనవే సర్వాపరాధములు । క్రమ మెఱుగ కేమేమి గావించితినో ।
రమణతో సర్వలోకరక్షకుడవట నీవు । తమితోడ నన్ను గావ దగవౌను నీకు ॥

చ॥ పరిహరించగదవే బహునరకబాధలు । గరిమల నెటువలె గాచుకున్నవో ।
అరుదుగా సురలమొ రాలించితివట తొల్లి । ధర నన్ను వహించుకో దగవౌను నీకు ॥

చ॥ వెనుకొని యడ్డము రావే శ్రీవేంకటేశ్వర । అనుభవించేకర్మము లవేమున్నవో ।
పనిపడి భక్తపరిపాలకుడవట నీకు । తనుభోగాలు భోగించ దగవౌను నీవు ॥